E-Nadu 26-Feb-2020 P.N. 5

# సాహితీ వేత్తలకు సత్కారం

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానం

**ఈనాడు, దిల్లీ:** 2019 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానోత్సవాన్ని దిల్లీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 'శప్తభూమి' చారిత్రక నవలకు తెలుగు రచయిత బండి నారాయణస్వామికి, సంస్కృత భాషలో 'ప్రజ్ఞాచాక్షుషమ్' మహా కావ్యం రాసిన ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్‌లకు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర కంబారా అవార్డులను, రూ.లక్ష చొప్పున నగదు పురస్కారాల్ని అందించారు. ఆంగ్ల విభాగంలో 'యాన్ ఎరా ఆఫ్ డార్క్‌నెస్' గ్రంథానికి కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్, అస్సామీ భాషలో 'చాణక్య' చారిత్రక నవలకు అసోం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్లకుమార్ మహంత సతీమణి జయశ్రీ గోస్వామి మహంత తదితరులు అవార్డులు, నగదు పురస్కారాల్ని అందుకున్నారు. కార్యక్రమంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత గుల్జార్, కవి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంబారా చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న బండి నారాయణస్వామి, పెన్నా మధుసూదన్

## 'సుఖ దుఃఖాలను తెలపాలని'

రాయలసీమ సామాజిక, చారిత్రక, సాంస్కృతిక చరిత్రను చాటేదే 'శప్తభూమి' నవల అని రచయిత బండి నారాయణస్వామి తెలిపారు. పురస్కారాన్ని స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రెండు, మూడు శతాబ్దాల పాటు రాయలసీమలోని కరవుల పరంపర, ప్రజల సుఖ దుఃఖాలను ఇతర ప్రాంతాల వారికి ఈ నవల ద్వారా తెలిపేందుకు తపించానన్నారు.

## 'ధర్మ స్థాపనలో భాగంగా'

భారతీయ ధర్మ స్థాపనకు కృషి చేసిన గులాబ్‌రావ్ మహారాజ్‌పై 'ప్రజ్ఞాచాక్షుషమ్' మహా కావ్యం రాశానని కవి ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్ తెలిపారు. మధుసూదన్ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వాసి. ప్రస్తుతం మహారాష్ట్రలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

## నారాయణస్వామి, సత్యవతిలకు సీఎం జగన్ అభినందనలు

**ఈనాడు, అమరావతి:** కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్న రచయిత బండి నారాయణస్వామికి, అవార్డుకు ఎంపికైన రచయిత్రి పి.సత్యవతిలకు ముఖ్యమంత్రి జగన్ అభినందనలు తెలిపారు. వారిద్దరూ తెలుగు సాహిత్యానికి విశేష సేవలందించారని, రాష్ట్రం నుంచి ఇద్దరు రచయితలను ఈ అవార్డు వరించడం తెలుగువారందరికీ గర్వకారణమని కొనియాడారు.

"Mathrubhumi" Dt. 26-Feb-2020. P.W. 5.

# മധുസൂദനൻ നായരും ശശി തരൂരും കേന്ദ്രഅക്കാദമി പുരസ്കാരം ഏറ്റുവാങ്ങി

**ന്യൂഡൽഹി ▸** കവി വി. മധുസൂദനൻ നായരും എഴുത്തുകാരനും ലോക്സഭാംഗവുമായ ശശി തരൂരും കേന്ദ്ര സാഹിത്യ അക്കാദമി പുരസ്കാരങ്ങൾ ഏറ്റുവാങ്ങി.

ചൊവ്വാഴ്ച ഡൽഹിയിൽ നടന്ന ചടങ്ങിൽ സാഹിത്യ അക്കാദമി അധ്യക്ഷൻ ചന്ദ്രശേഖര കമ്പാർ പുരസ്കാരങ്ങൾ സമ്മാനിച്ചു.

മധുസൂദനൻ നായരുടെ 'അച്ഛൻ പിറന്ന വീട്' എന്ന കാവ്യസമാഹാരത്തിന് മലയാളം ഭാഷാവിഭാഗത്തിലും ശശി തരൂരിന്റെ 'ആൻ ഇറ ഓഫ് ഡാർക്നസ്' എന്ന ലേഖനസമാഹാരത്തിന് ഇംഗ്ലീഷ് വിഭാഗത്തിലുമാണ് പുരസ്കാരം. ഇംഗ്ലീഷ് അടക്കം 24 ഭാഷകളിലാണ് അക്കാദമി പുരസ്കാരം പ്രഖ്യാപിച്ചത്.



കേന്ദ്ര സാഹിത്യ അക്കാദമി അവാർഡ് കവി വി. മധുസൂദനൻ നായരും ശശി തരൂരും അക്കാദമി പ്രസിഡന്റ് ചന്ദ്രശേഖരകമ്പാറിൽനിന്ന് ഏറ്റുവാങ്ങുന്നു

Feb-25-2020 P.No. 2. SAAKSHI

# సత్యవతికి సాహిత్య అకాడమీ అవార్డు

- 2019కిగాను అనువాద విభాగంలో ఎంపిక
- 'ఒక హిజ్రా ఆత్మకథ' అనువాదానికి జాతీయ గుర్తింపు

సాక్షి, న్యూఢిల్లీ/విజయవాడ కల్చరల్ :విజయవాడకు చెందిన ప్రముఖ రచయిత్రి పి. సత్యవతికి అనువాద విభాగంలో సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 2019 సంవత్సరానికిగాను ఆమె ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. 2013 జనవరి నుంచి 2017 డిసెంబరు వరకు అనువాదం చేసిన రచనల ఆధారంగా ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సాహిత్య అకాడమీ కార్యదర్శి కె. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 23 భాషల్లో అనువాదాలను ఎంపికచేయగా.. 23 మంది అనువాద రచయితలను ఈ అవార్డు వరించింది. 'ది ట్రూత్ అబౌట్ మీ : ఏ హిజ్రా లైఫ్ స్టోరీ' అనే ఆంగ్ల ఆత్మకథను సత్యవతి తెలుగులో 'ఒక హిజ్రా ఆత్మకథ'గా అనువదించారు. దీనికే ఈ పురస్కారం లభించింది. ఆమె రాసిన 'వాటీజ్ మై నేమ్' కథ పదో తరగతిలో పాఠ్యాంశంగా.. 'విల్ హీ కమ్ హోం' కథ ఇంటర్‌లో పాఠ్యాంశంగా ఉన్నాయి. ఆమె 200కు పైగా కథలు, అనేక నవలలు రచించారు. ఆమె 1940లో గుంటూరు జిల్లాలో జన్మించారు. ఆమె తొలి కథ తెలుగు స్వతంత్ర మ్యాగజైన్‌లో ప్రచురితమైంది. పి.సత్యవతి కథలు, ఇల్లు అలకగానే.., మంత్రనగరి వంటి కథా సంపుటాలు, ఐదు నవలలను ఆమె రచించారు. అనేక కథలను కూడా అనువదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉగాదికి ప్రదానం చేసే కళారత్న (హంస) పురస్కారం, పెద్దిబొట్ల స్మారక పురస్కారంతోపాటు వివిధ సంస్థలు సత్యవతికి అనేక పురస్కారాలు అందించాయి. మరోవైపు.. శప్తభూమి రచయిత బండి నారాయణస్వామి మంగళవారం ఇక్కడ సాహిత్య అకాడమీ అవార్డును అందుకోనున్నారు.

Prajavani; Dt- 27-Feb-2020. P.no. 6

Dt 27



## ಪ್ರಶಸ್ತಿ ಪ್ರದಾನ

ನವದೆಹಲಿಯಲ್ಲಿ ನಡೆದ ಸಮಾರಂಭದಲ್ಲಿ ಕೇಂದ್ರ ಸಾಹಿತ್ಯ ಅಕಾಡೆಮಿ ಅಧ್ಯಕ್ಷ ಡಾ. ಚಂದ್ರಶೇಖರ ಕಂಬಾರ ಅವರು ಲೇಖಕಿ ಡಾ. ವಿಜಯಾ ಅವರಿಗೆ ಅಕಾಡೆಮಿಯ ವಾರ್ಷಿಕ ಪ್ರಶಸ್ತಿಯನ್ನು ಪ್ರದಾನ ಮಾಡಿದರು. ಈ ಪ್ರಶಸ್ತಿ ₹1 ಲಕ್ಷ ನಗದು ಹಾಗೂ ಸ್ಮರಣಿಕೆ ಒಳಗೊಂಡಿದೆ.